TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

సోమవారం జూలై 29,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

## రాజధానిలో ఘనంగా బోనాల పండగ



2

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం జూలై 29,2024 పేజీలు :16 వెల :రూ 6/-

# నెలాఖరులోగా రూ.లక్షన్నరలోపు రుణమాఫీ



ఆగస్టులో రూ.2 లక్షల్లోపు మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాం

2014లో సీఎం అభ్యర్థిగా జైపాల్‌రెడ్డి పేరు ప్రకటించి ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కల్వకుర్తిలో జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ

కల్వకుర్తి సభలో అభివాదం చేస్తున్న సీఎం రేవంత్

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పురపాలిక పరిధిలోని కొట్ర తండా వద్ద కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఆవిష్కరించారు. అంతకుముందు కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. "లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల్లోపు పంటరుణాలన్నీ మాఫీ చేయాలని ఓ వ్యక్తి(మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి) నాకు సవాల్ విసిరారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తామని నేను చెప్పాను. ఆగస్టు రాకముందే రూ.లక్షలోపు మాఫీ చేసి చూపించాను. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి రావటం వల్లే పేదలకు వివరాలు 2 పేజీలో

# మను మకుటం



10మీ ఎయిర్ పిస్టల్‌లో కంచు మోగించిన బాకర్

ఒలింపిక్ పతకం సాధించిన భారత తొలి మహిళా షూటర్‌గా రికార్డు

త్రుటిలో చేజారిన రజతం

పారిస్‌లో దేశానికి తొలి పతకం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

గేమ్స్ ఇలా మొదలయ్యాయో లేదో.. అలా వేటను మొదలెట్టాయి దేశాలు. అమెరికా లాంటి అగ్రరాజ్యమూ.. ఫిజి లాంటి చిన్న దేశమూ ఉన్నాయందులో! ఒక్కో దేశం పతక వేటలో దూసుకుపోతుంటే భారతమంతా అటే చూసింది ఎన్నో ఆశలతో.. ఎంతో ఉత్సుకతతో.. మరెంతో ఉద్విగ్నతతో.. మన బోణీ ఎప్పుడా అని, మనమెప్పుడు పతకాల పట్టికలో చేరతామా అని! కానీ అభిమానులకు మరీ ఎక్కువగా నిరీక్షించాల్సిన అవసరం లేకపోయింది. ఓ గొప్ప ఊరట. ఓ గొప్ప ఉపశమనం. ఎదురుచూపులకు తూటాతో టాటా.

మన మనూ మెరిసింది. పారిస్‌లో దేశానికి తొలి పతకాన్ని అందించింది. స్ఫూర్తిదాయక ప్రదర్శనతో 10మీ ఎయిర్ పిస్టల్‌లో కాంస్యాన్ని గురి చూసి కొట్టిన ఈ 22 ఏళ్ల అమ్మాయి.. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన భారత తొలి మహిళా షూటర్‌గా ఘనతను సొంతం చేసుకుంది. షూటింగ్‌లో 12 ఏళ్ల పతక నిరీక్షణకు తెరదించింది. వెంట్రుక వాసిలో చేజారింది కానీ.. మను బాకర్‌కు రజతమే దక్కాల్సింది. కానీ కోట్ల హృదయాలను పులకించేలా చేసిన కంచూ వెలకట్టలేనిదే.

దేశానికే కాదు వ్యక్తిగతంగానూ మనూకు ఇదో మధుర విజయం. ఎన్నో అంచనాలతో మూడేళ్ల కింద టోక్యో ఒలింపిక్స్‌లో మూడు విభాగాల్లో బరిలోకి దిగి, అన్నింట్లోనూ క్వాలిఫికేషన్ దశలోనే నిష్క్రమించి కన్నీళ్లు పెట్టుకున్న ఆమె.. పారిస్ ప్రదర్శనతో స్వప్నాన్ని సాకారం చేసుకుని, చేదు జ్ఞాపకాలను తుడిచేసుకుంది. మరో రెండు విభాగాల్లో తలపడాల్సివున్న మను.. మళ్లీ మళ్లీ మెరవాలన్నదే వివరాలు2 పేజీలో

# రేపు శ్రీశైలం 6 గేట్ల ఎత్తివేత



జలాశయానికి పోటెత్తిన వరద

రోజుకు 40 టీఎంసీల చొప్పున చేరిక

భద్రాచలం వద్ద స్వల్పంగా తగ్గిన వరద

మహారాష్ట్రలో భారీ వర్షాలతో మేడిగడ్డ వద్ద అప్రమత్తత

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

శ్రీశైలం జలాశయంలోకి భారీ వరద చేరుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి 4.41 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. రోజుకు దాదాపు 40 టీఎంసీల రాకతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 873.40 అడుగులకు చేరుకుంది. ఎగువ కృష్ణా ప్రాజెక్టులు ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి దాదాపు 3.20 లక్షల క్యూసెక్కులు చొప్పున దిగువకు విడుదలవుతుండగా, జూరాల నుంచి 2.98 లక్షల క్యూసెక్కులు శ్రీశైలానికి వస్తున్నాయి. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి 1.51 లక్షల క్యూసెక్కులు వివరాలు 2 పేజీలో

# రాష్ట్రంలో 8 నెలల్లో 500 హత్యలు

శాంతిభద్రతల నిర్వహణలో వైఫల్యం

మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

శాంతిభద్రతల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు విఫలమయ్యారని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గత 8 నెలల్లో 500 హత్యలు జరిగాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ విషయంపై తాను అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మర్నాడే హైదరాబాద్‌లో రెండు హత్యలు జరగడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆదివారం హరీశ్‌రావు పలు వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు గాడితప్పాయి. హోంశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై ఇంతవరకు పోలీసులతో సమీక్ష నిర్వహించలేదు. హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వానికి, పోలీసులకు చీమ కుట్టినట్లయినా లేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాంశాల్లో శాంతిభద్రతలు లేకపోవడం బాధాకరం. శాంతిభద్రతల విషయంలో సీఎం, పోలీసులు విఫలమయ్యారని చెప్పడానికి రోజురోజుకూ పెరుగుతున్న నేరాలే నిదర్శనం. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని శాంతిభద్రతలను పునరుద్ధరించాలి. గత పదేళ్లలో హైదరాబాద్ సహా తెలంగాణలో నెలకొల్పిన శాంతిభద్రతల కారణంగా రూ.వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఈరోజు ఇలాంటి పరిస్థితులు చూస్తే రాష్ట్రంతో పాటు హైదరాబాద్ ప్రతిష్ఠ కూడా దెబ్బతినే అవకాశం ఉంది. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులపై దుష్ప్రభావం పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా. సంఘ విద్రోహశక్తులపై ఉక్కుపాదం మోపాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమాత్రం సరికాదు. సీఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో వివరాలు2 పేజీలో

# జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌పై కేసు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

జీఎస్టీ కుంభకోణంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. వాణిజ్యపన్నులశాఖ అదనపు కమిషనర్ ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్(హైదరాబాద్ రూరల్) శివరామప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నిందితులుగా ఉన్న ఈకేసులో అయిదో నిందితుడిగా సోమేశ్‌కుమార్‌ను చేర్చారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ.వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఒక్క తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారానే వాణిజ్యపన్నుల శాఖకు రూ.1,000కోట్లకుపైగా నష్టం వాటిల్లగా.. మరో 11 ప్రైవేటు సంస్థలు సుమారు రూ.400కోట్లు ఎగవేసినట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

బిగ్‌లీప్ అక్రమాలు తేలడంతో లోతుగా దర్యాప్తుఎఫ్ఐఆర్‌లోని వివరాల మేరకు.. మానవ వనరులను సరఫరా చేసే బిగ్‌లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పన్ను చెల్లించకుండానే రూ.25.51కోట్ల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుని మోసానికి పాల్పడినట్లు తేలిన నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ అంతర్గతంగా విచారణ జరిపింది. వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు వివరాలు 2 పేజీలోచేసే


అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
అక్షర విజేత
సోమవారం జూలై 29,2024

# నెలాఖరులోగా రూ.లక్షన్నరలోపు రుణమాఫీ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

ఆగస్టులో రుణమాఫీ చేస్తామని నేను చెప్పాను. ఆగస్టు రాకముందే రూ.లక్షలోపు మాఫీ చేసి చూపించాను. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం.

**తండ్రీకుమారుల మధ్యే సమన్వయం లేదు**

కాంగ్రెస్ అధికారంలోకి రావటం వల్లే పేదలకు కష్టాలొచ్చాయని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అంటున్నారు. పేదలకు కష్టాలు రాలేదు. వారి కుటుంబానికే కష్టాలు వచ్చాయి. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికే మాపై విమర్శలు చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడు శాసనసభకు రావాలని నేనంటే.. ఆయన రారని, తామే వస్తామని, బావ, బావమరుదులమే సమాధానం చెబుతామని ఈ నెల 24న కేటీఆర్ అన్నారు. 25న మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ఉంటే.. 11.30 గంటలకే కేసీఆర్ వచ్చి కూర్చున్నారు. వారి మధ్యే సమన్వయం లేదు. అధికారం కోల్పోయిన బాధ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, చిన్నారెడ్డి, మల్లు రవి, వంశీచంద్‌రెడ్డి, శ్రీహరి, జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు

**కార్యకర్తలకు అండగా ఉంటా**

రాబోయే సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను మోసిన కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే బాధ్యత తీసుకుంటాం. నేను నాయకుడిని కాదు. కార్యకర్తల్లో కార్యకర్తను. కార్యకర్తలను ప్రజాప్రతినిధిగా గెలిపించి.. సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలంతా సమాయత్తం కావాలి.

**జైపాల్‌రెడ్డి సూచనతోనే తెలంగాణ వచ్చింది..**

2023 బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు తలుపులు మూసి, లైట్లు తీసేసి బిల్లును ఆమోదించుకుందని, తల్లిని చంపి బిడ్డను కాపాడారని తీవ్రమైన ఆరోపణ చేశారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు వచ్చినప్పుడు సభలో గందరగోళం ఏర్పడి.. తెలంగాణ బిల్లు ఆమోదం పొందదని ఆందోళన చెందుతోంటే సభ వాయిదా పడింది. అప్పుడు స్పీకర్‌గా ఉన్న మీరాకుమార్‌కు జైపాల్‌రెడ్డి ఓ సూచన చేశారు. తలుపులు మూసి తెలంగాణ బిల్లు ఆమోదింపజేసుకుంటే కచ్చితంగా తెలంగాణ ఏర్పడుతుందని చెప్పారు. ఆయన సూచనతోనే ఆరోజు తెలంగాణ వచ్చింది. ఆయన ఎప్పుడూ తన సిద్ధాంతాలను వీడలేదు. ప్రజా సమస్యలపై అవిశ్రాంతంగా పోరాటాలు చేశారు" అని ముఖ్యమంత్రి అన్నారు. సభలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపలి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, శంకర్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మమ్మ, కుమారులు అరవింద్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కుమార్తె అరుణ, అల్లుడు ఆనంద్‌రెడ్డి, తమ్ముళ్లు పద్మారెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో జైపాల్‌రెడ్డి ఘాట్ వద్ద జ్యోతి వెలిగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీఎం సతీమణి గీతారెడ్డి తదితరులు

**స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ స్థలాన్ని పరిశీలించిన సీఎం**

కందుకూరు, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 57 ఎకరాల భూమిని సీఎం రేవంత్‌రెడ్డి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి.. ఆదివారం రాత్రి పరిశీలించారు. స్థలానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన సీఎం.. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంగర నుంచి వర్సిటీ వరకు 200 అడుగుల రోడ్డు పనులు వేగంగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

# మను మాణిక్యం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

దేశానికే కాదు వ్యక్తిగతంగానూ మనూకు ఇదో మధుర విజయం. ఎన్నో అంచనాలతో మూడేళ్ల కింద టోక్యో ఒలింపిక్స్‌లో మూడు విభాగాల్లో బరిలోకి దిగి, అన్నింట్లోనూ క్వాలిఫికేషన్ దశలోనే నిష్క్రమించి కన్నీళ్లు పెట్టుకున్న ఆమె.. పారిస్ ప్రదర్శనతో స్వప్నాన్ని సాకారం చేసుకుని, చేదు జ్ఞాపకాలను తుడిచేసుకుంది. మరో రెండు విభాగాల్లో తలపడాల్సివున్న మను.. మళ్లీ మళ్లీ మెరవాలన్నదే అందరి ఆకాంక్ష.

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పతక ఖాతా తెరిచింది. ఆదివారం మహిళల 10మీ ఎయిర్ పిస్టల్‌లో మను బాకర్ కాంస్యం సాధించింది. రజతం కోసం హోరాహోరీగా పోటీపడ్డ ఆమె 221.7 స్కోరుతో ఆఖరికి మూడో స్థానంలో నిలిచింది. గేమ్స్ రికార్డు సృష్టిస్తూ.. 243.2 పాయింట్లతో కొరియా అమ్మాయి జిన్ యెవో స్వర్ణం గెలిచింది. కొరియాకే చెందిన కిమ్ యెజి (241.3) రజతం గెలుచుకుంది. క్వాలిఫికేషన్‌లో 580 స్కోర్ చేసి మూడో స్థానంలో నిలిచిన మను.. ఫైనల్లోనూ అదిరే ప్రదర్శన చేసింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో విజయ్ కుమార్ రజతం, గగన్ నారంగ్ కాంస్యం గెలిచాక.. ఓ భారత షూటర్ పతకం గెలవడం ఇదే తొలిసారి.

**రజతం కొద్దిలో..:**

ఫైనల్లో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగిన మను.. నిలకడైన ప్రదర్శన చేసింది. 8 మంది షూటర్ల తుది పోరులో ఏ దశలోనూ టాప్-3లో చోటు కోల్పో లేదు. ఓ దశలో రజత పతక రేసులో నిలిచింది. చివరి షాట్ (ఆ షాట్ తర్వాత మూడో స్థానంలో ఉన్న వాళ్లు ఎలిమినేట్ అవుతారు) ముందు వరకు కిమ్ యెజిపై 0.1 పాయింట్ ఆధిక్యంతో రెండో స్థానంలో ఉంది. కానీ ఆఖరి షాట్లో మను 10.3 పాయింట్లు స్కోర్ చేయగా.. కిమ్ 10.5 పాయింట్లు స్కోర్ చేసి స్వర్ణ పోరు (మరో రెండు షాట్లు)కు అర్హత సాధించింది. ముందు నుంచి ఆధిక్యంలో ఉన్న జిన్ యెవోనే విజేతగా నిలిచింది.

**ఫైనల్లో రమిత, బబుత**

ఆదివారం షూటింగ్ నుంచి భారత్‌కు మరో రెండు శుభవార్తలు కూడా ఉన్నాయి. 10మీ ఎయిర్ రైఫిల్ మహిళలు, పురుషుల ఈవెంట్లో రమిత జిందాల్, అర్జున్ బబుత ఫైనల్‌కు దూసుకెళ్లారు. మహిళల క్వాలిఫికేషన్‌లో రమిత 631.5 పాయింట్లతో అయిదో స్థానంలో నిలిచింది. ఇదే ఈవెంట్లో ఒత్తిడికి తలవంచిన ఎలవేనిల్ ఫైనల్ చేరడంలో విఫలమైంది. 630.7 పాయింట్లతో ఆమె పదో స్థానంలో నిలిచింది. పురుషుల విభాగం క్వాలిఫికేషన్‌లో బబుత ఏడో స్థానంతో ముందంజ వేశాడు. అతడు 630.1 పాయింట్లు స్కోర్ చేశాడు.

**ఒకరి తర్వాత ఒకరిలా..**

మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో మను 0.1 పాయింట్ తేడాతో కాంస్యానికి పరిమితమైంది. మరి ఫైనల్లో పాయింట్లను ఎలా కేటాయిస్తారో తెలుసా? ఇందులో మొత్తం 8 మంది షూటర్లు పాల్గొన్నారు. ఒక్కొక్కరికి 10 షాట్లు కొట్టే అవకాశమిచ్చారు. పాయింట్ల ఆధారంగా టాప్-8 స్థానాలు ఖరారయ్యాయి. ఆ తర్వాత మరో రెండుసార్లు తుపాకీ పేల్చారు. అనంతరం తక్కువ స్కోరుతో ఉన్న చివరి షూటర్‌ను పోటీ నుంచి తప్పించారు. ఆ తర్వాతి ప్రతి రెండు షాట్లకు ఒక్కొక్కరి చొప్పున తక్కువ పాయింట్లు ఉన్నవాళ్లు పోటీ నుంచి వైదొలుగుతారు. చివరగా టాప్-3 ఉంటారు. 21వ షాట్ ముగిసే సరికి మను 211.4 పాయింట్లతో రెండు, కిమ్ యెజి 211.3 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నారు. కానీ 22వ షాట్లో మను 10.3 స్కోరు చేయగా.. కిమ్ 10.5 పాయింట్లు సాధించింది. దీంతో 221.8తో కిమ్ రెండో స్థానానికి చేరుకుంది. టాప్-2లో స్వర్ణ, రజత విజేతలను తేల్చేందుకు చివర్లో రెండు అవకాశాలిస్తారు. ఒక్కో షాట్‌లో గరిష్ఠంగా 10.9 పాయింట్లు గెలుచుకునే ఆస్కారముంది.

**గొడవ పడ్డవాళ్లే**

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ రేంజ్‌లో కాంస్యం గెలవగానే మను బాకర్ సంతోషంలో మునిగిపోయింది. అక్కడికి కొంత దూరంలో ఓ వ్యక్తి భావోద్వేగాలను నియంత్రించుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నాడు. అతనెవరో కాదు మను వ్యక్తిగత కోచ్ జస్పాల్ రాణా. మను పతకం వెనుక అతనిది కీలక పాత్ర. మధ్యలో విభేదాలతో రెండేళ్ల పాటు మను, జస్పాల్ దూరంగా ఉన్నారు. గతేడాది మళ్లీ కలిసి పారిస్ ఒలింపిక్స్ కోసం సిద్ధమయ్యారు. ఆసియా క్రీడల్లో 4 స్వర్ణాలు, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో జూనియర్ పసిడి సాధించిన జస్పాల్‌కు షూటింగ్‌పై గొప్ప అవగాహన ఉంది. 2018 ఆసియా క్రీడలకు ముందు మను కోచ్‌గా జస్పాల్ బాధ్యతలు చేపట్టాడు. మను నైపుణ్యం, ప్రతిభకు అతని అనుభవం తోడవడంతో అద్భుత ఫలితాలు వచ్చాయి. ప్రపంచకప్, ప్రపంచ ఛాంపియన్‌షిప్, కామన్వెల్త్ క్రీడలు.. ఇలా ఆమె పతకాల వేటలో దూసుకెళ్లింది. మనుకు అన్నీ తానై వ్యవహరించిన జస్పాల్‌ను తండ్రి సమానుడని, మంచి స్నేహితుడని ఆమె చాలా సార్లు చెప్పింది. కానీ టోక్యో ఒలింపిక్స్‌కు వివిధ కారణాలతో వీళ్లు విడిపోయారు. ఒలింపిక్స్‌లో మను పేలవ ప్రదర్శన చేసింది. ఆ తర్వాత రెండేళ్లలో ప్రపంచకప్‌లో ఓ కాంస్యం, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం మాత్రమే గెలవగలిగింది. ఇలా అయితే లాభం లేదనుకుని ఆమెనే నిరుడు జస్పాల్ దగ్గరికి వెళ్లింది. గతాన్ని మర్చిపోయి తిరిగి పనిచేద్దామని కోరింది. జస్పాల్ కూడా అంగీకరించడంతో మను కెరీర్ మళ్లీ ఊపందుకుంది. ఆమెకు మానసిక స్థైర్యాన్ని అందించిన అతను.. టెక్నిక్‌నూ మెరుగుపర్చాడు. జస్పాల్‌ను చూస్తే ధైర్యం వస్తుందనే చెప్పే మను తిరిగి పతకాల బాట పట్టింది. ఆమెలో భయాన్ని పూర్తిగా తొలగించి, ప్రశాంతంగా ఉండటాన్ని అతను అలవాటు చేశాడు. తల్లిదండ్రులు ఇంటి దగ్గరే ఉండి మనుకు తోడుగా జస్పాల్‌ను పారిస్ పంపించారంటేనే అతనిపై వాళ్లకున్న నమ్మకాన్ని అర్థం చేసుకోవచ్చు. ఒలింపిక్స్‌కు సన్నాహకంగా మనుకు జస్పాల్ ఇచ్చిన తీవ్రమైన శిక్షణకు ఇప్పుడు ఫలితం దక్కింది.

జస్పాల్ కూడా అంగీకరించడంతో మను కెరీర్ మళ్లీ ఊపందుకుంది. ఆమెకు మానసిక స్థైర్యాన్ని అందించిన అతను.. టెక్నిక్‌నూ మెరుగుపర్చాడు. జస్పాల్‌ను చూస్తే ధైర్యం వస్తుందనే చెప్పే మను తిరిగి పతకాల బాట పట్టింది. ఆమెలో భయాన్ని పూర్తిగా తొలగించి, ప్రశాంతంగా ఉండటాన్ని అతను అలవాటు చేశాడు. తల్లిదండ్రులు ఇంటి దగ్గరే ఉండి మనుకు తోడుగా జస్పాల్‌ను పారిస్ పంపించారంటేనే అతనిపై వాళ్లకున్న నమ్మకాన్ని అర్థం చేసుకోవచ్చు. ఒలింపిక్స్‌కు సన్నాహకంగా మనుకు జస్పాల్ ఇచ్చిన తీవ్రమైన శిక్షణకు ఇప్పుడు ఫలితం దక్కింది.

## రాజధానిలో ఘనంగా బోనాల పండగ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**



రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరిగింది. చారిత్రక లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయం, కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ, చార్మినార్ భాగ్యలక్ష్మి, ఇతర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కుటుంబసమేతంగా లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. నగరంలో బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసిందన్నారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబసమేతంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దర్బార్ మైసమ్మను దర్శించుకుని పూజలు చేశారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు, భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్ తదితరులు సైతం మైసమ్మను దర్శించుకున్నారు. రాష్ట్రంలోనే పెద్ద తొట్టెలను ఆలయం ఎదుట ప్రతిష్ఠించారు.పాతబస్తీ లాల్‌దర్వాజ మహంకాళి అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని బోనం సమర్పించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లాల్‌దర్వాజా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు.

## నేడో.. రేపో తెరుచుకోనున్న శ్రీశైలం గేట్లు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

శ్రీశైలం జలాశయంలోకి భారీ వరద చేరుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి 4.41 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. రోజుకు దాదాపు 40 టీఎంసీల రాకతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 873.40 అడుగులకు చేరుకుంది. ఎగువ కృష్ణా ప్రాజెక్టులు ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి దాదాపు 3.20 లక్షల క్యూసెక్కులు చొప్పున దిగువకు విడుదలవుతుండగా, జూరాల నుంచి 2.98 లక్షల క్యూసెక్కులు శ్రీశైలానికి వస్తున్నాయి. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి 1.51 లక్షల క్యూసెక్కులు వదులుతున్నారు. దీంతో సోమవారం రాత్రి లేదా మంగళవారం ఉదయం ప్రాజెక్టు గేట్లు తెరిచే అవకాశాలున్నట్లు ఇంజినీరింగ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రాజెక్టు కుడి, ఎడమ విద్యుదుత్పత్తి కేంద్రాల ద్వారా నాగార్జునసాగర్‌కు 53 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

**రెండో ప్రమాద హెచ్చరిక ఎత్తివేత**

మరోవైపు గోదావరిలో వరద స్వల్పంగా తగ్గింది. భద్రాచలం వద్ద ఆదివారం ఉదయం 7 గంటలకు 52.8 అడుగులకు తగ్గడంతో మూడో ప్రమాద హెచ్చరికను విరమించారు. రాత్రి 9 గంటలకు 47.8 అడుగులకు తగ్గడంతో రెండో ప్రమాద హెచ్చరికనూ ఉపసంహరించారు. 43 అడుగుల కంటే నీటిమట్టం తగ్గితే మొదటిదీ ఎత్తివేయనున్నారు. భద్రాచలంలోని కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీలకు శనివారం చేరుకున్న వరద ఇంకా తగ్గకపోవడంతో బాధితులు పునరావాస కేంద్రంలోనే ఉన్నారు. పట్టణ శివారున జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టను తొలగిస్తే అంతర్రాష్ట్ర రవాణాకు మార్గం సుగమం కానుంది. మేడిగడ్డ వద్ద గోదావరిలో 4 లక్షల క్యూసెక్కుల వరద నమోదవుతోంది. సమ్మక్క సాగర్ వద్ద 8.45 లక్షలు, దుమ్ముగూడెం సీతమ్మసాగర్ వద్ద 11.65 లక్షల క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి.

**మహారాష్ట్రలో భారీ వర్షాలు: దేవేంద్ర ఫడణవీస్**

మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, భాండార ప్రాంతంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో గోశిఖుర్ద్ డ్యాం 33 గేట్లు తెరిచామని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీకి వచ్చే వరదను ముందుగా అంచనా వేసేందుకు ఎగువ నుంచి వచ్చే వరదపై అప్రమత్తం చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈ సమాచారం అందజేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ రాష్ట్రంలో భారీ వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ నీటిపారుదలశాఖకు అందించామని తెలిపారు.

**నేడు, రేపు తేలికపాటి వర్షాలు**

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ సూచించింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో అక్కడక్కడ బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది.